
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 24, మార్చి 2025 పేజీలు: 04



**పార్లమెంట్ ముట్టడికి బయలుదేరి వెళ్లిన పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు** మిగతా 2లో..

# రెచ్చిపోతున్న.. మట్టి మాఫియా

**అనుమతులు లేకుండా అర్ధరాత్రి రేగడి మట్టితవ్వకాలు చేస్తున్న వైనం**

**ట్రిప్పుకు 200 రెవెన్యూ ఇరిగేషన్ శాఖ అధికారులకు చెల్లిస్తున్నాం అంటున్న మట్టి మాఫియా**

మండలంలో మట్టి మాఫియా కు సంవత్సరం నర కాలం నుండి అడ్డు అదుపు లేకుండా పోయింది, దీనికి కారణం స్థానిక సర్పంచులు లేకపోవడం. నర్సింహులపేట మండలం నీటిపారుదల శాఖ పరిధిలోకి రాదా? అనే సందేహం సామాన్యునికి సైతం కలుగుతున్న అనుమానం, మండలంలోని చెరువులు, కుంటలు, గుట్టలు, బోళ్ళు, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూములను సైతం వదలకుండా పగలు రాత్రి అనే తేడా లేకుండా ఇస్తానుసారంగా త్రవ్వకాలు జరుగుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తిన తీరుగా ఇరిగేషన్ అధికారులు ప్రవర్తిస్తున్నారు. మండలానికి ఇరిగేషన్ ఏఈ లేకపోవడం, అన్ని తానే చూసుకుంటానని ధీమాతో సంబంధిత శాఖ డి. ఈ. ఈ. ప్రవర్తించడం గత 15 సంవత్సరాలుగా ఇక్కడే తిష్ట వేసి ఉండడం ఈ ప్రాంతంపై పట్టుఉండడం వలన జరుగుతుందని మండలప్రజల చర్చించుకుంటున్నారు.

నర్సింహులపేట నేటి ఫోకస్ న్యూస్ మార్చి 23



**ఎలాంటి అనుమతులు లేకుండా ఉదయం పూట కుంటలు,అర్ధరాత్రి సెలవు దినాలలో చెరువులలో జెసిబి తో తవ్వకాలు**

జెసిబి లతో లోతైన గుంతలు తవ్వి వదిలి వేయడం వలన వర్షం నీరు సమృద్ధిగా చేరి నీరు నిలువ ఉండటం వలన సరదాగా ఈతకు వెళ్ళినటువంటి విద్యార్థులు గుంతలలో మునిగి తమ ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు మండలంలో కోకొల్లలు, చెరువులలో త్రవ్వి తీసినటువంటి రేగడిమట్టి ట్రాక్టర్ ట్రిప్పుకు ?800 రూపాయల చొప్పున వసూలు చేస్తు, 200 రూపాయలు అధికారులకు ఇస్తున్నానంటు చెబుతున్న మట్టి మాఫియా దారులు, మండల కేంద్రంలోని పెద్ద చెరువు, గంగాయికుంట, యాతం కుంట, చితుక్కుంటా, చెన్నం కుంట, పెద్ద నాగారం ముత్యాలమ్మ కుంట లలో మట్టి తవ్వి పక్క ఊరిలో ఉన్న ఇటుక బట్టీల




వ్యాపారులకు అమ్మడం వలన, ఇటుక తయారు చేసే ప్రాంతం పక్క ఊరికి గ్రామపంచాయతీ పరిధిలోకి రావడం వలన ప్రతి సంవత్సరం ఇటుక బడి తయారుదారుడు సంబంధిత గ్రామపంచాయతీ సంవత్సరానికి 30 వేల రూపాయలు ట్యాక్సీ చెల్లిస్తున్నాడు, ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే సంబంధిత చెరువులు కుంటలు

# రైస్ మిల్లుల్లో ధాన్యం మాయం

-ప్రభుత్వం కేటాయించిన ధాన్యం మిల్లుల్లో కరువు.
-పిడిఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి ప్రభుత్వానికి ఇచ్చేందుకు నో ఛాన్స్.
-మిల్లర్ల అవినీతి యదేచ్చగా తేటతెల్లమవుతున్న వైనం.





**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:(జి.శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి)**

ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి కొనుగోలు కేంద్రాల ద్వారా రైస్ మిల్లర్లకు కేటాయించిన ధాన్యం రైస్ మిల్లుల్లో మాయమవుతోంది. ఆరుగాలం శ్రమించి రైతులు

# రెచ్చిపోతున్న మట్టి మాఫియా

(మొదటిపేజీ తరువాయి..)

నర్సింహులపేట గ్రామానికి సంబంధించినవి కాగా, దానిలో మట్టితోలకాలు చేసినటువంటి ట్రాక్టర్లకు జెసిబి వాళ్లకు డబ్బు వస్తుంది, ఇటుకల కేంద్రం ఉన్నటువంటి గ్రామ పంచాయతీకి ఆదాయం వస్తుంది చెరువు ఉన్న ప్రాంత గ్రామపంచాయతీకి మాత్రం ఇటు జెసిబి యజమానులు, ఇటుక బట్టీల యజమానులు మాత్రం రూపాయి చెల్లించకుండా దర్జాగా నర్సింహులపేట గ్రామపంచాయతీ మాత్రం పంగ నామాలు పెడుతున్నారు

**కాకతీయ చారిత్రక శిల్ప సంపద కనుమరుగు**

మండల కేంద్రంలో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అద్దగుట్ట, రింగునుగుట్ట పై కాకతీయ సామ్రాజ్యపు సామంత రాజులు నిర్మించిన విలువైన శిలా శిల్ప సంపద సైతం ధ్వంసం చేసి ఇష్టానుసారంగా రెచ్చిపోతున్నారు, విచిత్రం ఏమిటంటే ఇదంతా గత సంవత్సరన్నర కాలం నుండి ఈ విధ్వంసం ఎక్కువవుతున్నది, ఈ విధ్వంస కారుల వెనుక ఒక షాడో ప్రభుత్వ అధికారి ఉండడమే ప్రధాన కారణం, రెవెన్యూ,





మైనింగ్, నీటిపారుదల శాఖ అధికారులు తమ ఉదాసీనత వల్లనే ఇంత విధ్వంసం జరుగుతుంది. వందల సంవత్సరాల నుండి మన పూర్వీకులు ప్రకృతి సంపదలను భవిష్యత్ తరాలకు అందించాలనే, ఉద్దేశంతో మనకు అంది ఇస్తే ఇప్పటి తరం వారు మన భవిష్యత్ తరాలకు అందించలేని దుస్థితి నెలకొంది. చెరువులు కుంటలను చారిత్రక సంపదను విధ్వంసం చేసే వారిని సామాన్యుడు ప్రశ్నిస్తే మేము రెవిన్యూ, ఇరిగేషన్ శాఖ వాళ్లకు నెలనెల మామూలు చెల్లిస్తున్నాము, మాకుపర్మిషన్ ఉంది, మేము ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని సమాధానం చెప్పడంతో అది విన్న సామాన్యుడు సంభ్రమాశ్చర్యాలకు గురి అవుతున్నారు, ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు మామూళ్ల మత్తు వదిలి, కుంభకర్ణ మాదిరి నిద్ర వీడి సహజ వనరులను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు

# రైస్ మిల్లుల్లో ధాన్యం మాయం

(మొదటిపేజీ తరువాయి..)

పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా జిల్లాలోని ఆయా రైస్ మిల్లుల సామర్థ్యం ఆధారంగా ధాన్యాన్ని కేటాయించారు. పౌరసరఫరాల శాఖ కేటాయించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు మర ఆడించి ప్రభుత్వానికి బియ్యం అందించాల్సి ఉంది. కానీ జిల్లాలోని రైస్ మిల్లుల్లో ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని రైస్ మిల్ యజమానులు అక్రమార్జనకు ఆశపడి మింగేశారు. జిల్లాలోని ఏ రైస్ మిల్ లో కూడా ప్రభుత్వం కేటాయించిన ధాన్యం లేకపోవడంతో యదేచ్ఛగా రైస్ మిల్ యజమానులు అవినీతికి పాల్పడ్డారని తేటతెల్లమవుతోంది. ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు అమ్ముకున్న వాటి స్థానంలో రేషన్ వినియోగదారుల నుండి దళారీ వ్యవస్థ ద్వారా బియ్యాన్ని కొనుగోలు చేసి కొత్త పాత (పాలిష్) చేసి ప్రభుత్వానికి అందజేస్తున్నారు. క్షేత్రస్థాయిలో రైస్ మిల్లర్ల రేషన్ దందాను గుర్తించిన పౌరసరఫరాల శాఖ అధికారులు రేషన్ దందాను ఇటీవల కట్టడి చేస్తున్నారు. దీంతో రైస్ మిల్లర్లు బియ్యాన్ని ఏ మార్చి ప్రభుత్వానికి అందించే అవకాశం లేకుండా పోవడంతో రైస్ మిల్లర్ల అవినీతి బాగోతం ధాన్యం నిలువ లేని ఉదంతాలు ఒక్కోటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఒక్కొక్క రైస్ మిల్లు కోట్లల్లో ప్రభుత్వానికి టోకరా వేసింది.

ధాన్యం అమ్ముకున్న వారిపై క్రిమినల్ కేసులు పెడుతున్నాం

పెబ్బేరు, చిన్నంబావి, శ్రీరంగాపూర్, పానగల్ మండలాల్లోని పలు మిల్లుల్లో గత నాలుగైదు రోజులుగా తనిఖీలు చేసి ధాన్యం లేని మిల్లులను సీజ్ చేసి యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేశామని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ జగన్మోహన్ తెలిపారు. పెబ్బేరు మండలంలోని అన్నపూర్ణ ట్రేడర్స్ మిల్లుకు 2022-23లో వానాకాలంలో87,928 సీఎంఆర్ ధాన్యం బస్తాలు కేటాయించారు. వాటిలో 68,828 బస్తాలు మాయమయ్యాయి. ఈ ధాన్యం విలువ 9 కోట్ల 21 లక్ష 1061 ఉంది. ఇదే మిల్లుకు 2022 యాసంగిలో 10825 బస్తాలు కేటాయించగా వీటిలో ఒక్క ధాన్యం బస్తా కూడా లేకపోవడం హాస్యాస్పదంగా



ఉంది. విలువ 1 కోటి39 లక్షల 6625 ఉంది. అద్వైత మిల్లుకు 2022-23 యాసంగిలో 30,374 బస్తాలు కేటాయించగా వాటిలో కొంత ధాన్యాన్ని మర ఆడించి ప్రభుత్వానికి అప్పగించారు. వాటిలో మిగతా 25777 బస్తాలు మాయం కాగా వాటి విలువ 3 కోట్ల 37 లక్షల 38443 ఉంటుందని అధికారులు వెల్లడించారు. కేవలం మూడు మిల్లుల తనిఖీల్లోనే సుమారు 26 కోట్ల విలువ గల ధాన్యం మాయం కావడంతో అధికారులు నివ్వెర పోతున్నారు. ఇకనుంచి జిల్లాలో పిడిఎస్ రీసైక్లింగ్ చేసే మిల్లు యజమానులపై ప్రత్యేక దృష్టి నిలిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ధాన్యం అమ్ముకున్న మిల్లర్లపై క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని సివిల్ సప్లై డిఎం జగన్ మోహన్ హెచ్చరించారు.

# ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్స్ మానుకొండి ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ IPS*

మహబూబాద్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 24

బెట్టింగ్స్ వేసి డబ్బులు నష్టపోయి జీవితాలను నాశనం చేసుకోకండి.

కోలుకోలేని విధంగా ఆర్థిక నష్టం జరిగితే చివరకు ఆత్మహత్య చేసుకుంటే కుటుంబాలు రోడ్డున పడతాయి. జాగ్రత్త

ఐసీసీ నిర్వహించే మ్యాచులు క్రికెట్ ఆట అయితే ఈ ఐపీఎల్ అనేది తిమింగలాలు నిర్వహించే ఒక భక్తు వ్యాపారం.చిన్న చిన్న చేపలను అమాంతం మింగేస్తాయి జాగ్రత్త...పెద్దలకు సూచన: ఈ మ్యాచులు ప్రారంభం అయ్యాక మీ పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు కనబడితే వెంటనే తగిన చర్యలు తీసుకోండి.లేదంటే డబ్బులు, ప్రాణాలు రెండు పోయే అవకాశం ఉంది.మీ కష్టార్జితాన్ని, కన్న బిడ్డలను ఈ దోపిడీ దొంగల బారిన పడనివ్వకండి. %ఘాా% క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరం. ఎవరైనా %ఘాా% క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయి. ఎవరైనా %ఘాా% క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే పోలీస్ వారికీ సమాచారం ఇవ్వగలరు.



# మహాసభ జయప్రదం చేయాలి

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 24

జీపీ కార్మికుల రాష్ట్ర రెండో మహాసభను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతి శీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ) రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవి కోరారు. ఆదివారం మండలంలోని చిట్యాల, చిన్నవంగర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రతి నెల మొదటి తారీకున క్రమం తప్పకుండా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నిలువ ఉన్న రూ.139 కోట్లు జీపీ కార్మికులకు ఎందుకు అందజేయడం లేదని ప్రశ్నించారు. ఇందిరమ్మ గృహ నిర్మాణంలో జీపీ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎప్రిల్ 5న జరుగనున్న మహాసభకు జీపీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండాల సోమనర్సయ్య, మధుకర్, శ్రీకాంత్, లక్ష్మయ్య, బిక్షపతి, సత్తమ్మ, లక్ష్మీ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ముట్టడికి బయలుదేరి వెళ్లిన పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు

పాలకుర్తి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 24



ఉద్యోగాలు ఇవ్వండి యువకుల చేతులకు సంకెళ్లు కాదు అనే నినాదంతో జాతీయ యువజన కాంగ్రెస్ ఉదయ భాను చిబ్ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి పిలుపు మేరకు ఈ నెల 25వ తేదీన జరగబోవు పార్లమెంట్ ముట్టడికి పాలకుర్తి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్లిన పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా ధరావత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో కేవలం దేవుళ్ళ పేరు చెప్పి కులాల మధ్య మతాల మధ్య గొడవలు పెట్టి గద్దెనెక్కిన బీజేపీ ప్రభుత్వం ఉద్యోగాలు అడిగితే విద్యార్థుల చేతులకు సంకెళ్లు వేసి లక్షలాది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని విమర్శించారు. ఈ కేంద్ర ప్రభుత్వ నియంత పాలనకు రాబోయే కాలంలో దేశ ప్రజలు కచ్చితంగా గుణపాఠం చెబుతారని అన్నారు. ఢిల్లీకి వెళుతున్న వారిలో పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్, జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోత్ అభిరామ్ ఉన్నారు.

# పోస్టర్ కిడ్స్ ప్లే స్కూల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి

ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి ) మార్చి 23



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పట్టణము నందిగామ గ్రామంలో పోస్టర్ కిడ్స్ ప్లే స్కూల్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్సీ అంజి రెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి రావడం జరిగింది అంజి రెడ్డి చేతుల మీదుగా ను ప్రారంభించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి పటాన్చెరువు నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్ గుప్తా జిల్లా నాయకులు అల్లం రాజిరెడ్డి పటాన్చెరు మండలం అధ్యక్షుడు మండల అధ్యక్షులు కూతురు రవీందర్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వెంకటయ్య నాయకులు శివ యాదవ్ జిల్లా యువమోర్చా నాయకులు ప్రసాద్ యాదవ్ శక్తి కేంద్రం ఇంచార్జ్లు బోత్ అధ్యక్షులు పాల్గొనడం జరిగింది



## మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జన్మదిన వేడుకలు

ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి) మార్చ్ 23

మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జన్మదిన వేడుకలో సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కల్యాణా బ్రహ్మోత్సవంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవ నేని రఘునందన్ రావు

ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) మార్చి 23



సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి నియోజకవర్గం కంది మండల్ జిల్కల్ గ్రామంలో శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం జాతరలో పాల్గొన్న మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి జిల్లా నాయకులు రాజేశ్వరరావు దేశ్ పాండే పోచారం రాములు యాదవ్ మండలధ్యక్షులు సదానంద చారి మరియు జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ప్రజలందరూ మతసామరస్యాన్ని పాటించాలి



## CITU రాష్ట్ర అధ్యక్షులు చుక్కారాములు

ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి ) మార్చ్ 23

దేశంలో ఉన్న ప్రజలందరూ మతసామరస్యంతో కలిసిమెలిసి ఉండాలని భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగంలో ఉన్న ప్రజాస్వామ్యం లౌకిక తత్వం సోషలిజం అనే లక్ష్యాలను ప్రతి ఒక్కరూ కాపాడాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు గారు పిలుపునిచ్చారు .

%వీ=ఖీ%యూనియన్ మాజీ జాయింట్ సెక్రెటరీ హాజీ ఆధ్వర్యంలో నిన్న రాత్రి గ్యాస్ ఆఫీస్ ఎదురుగా మజీద్ దగ్గర ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా చుక్కా రాములు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు అందరికీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. భారతదేశంలో మన రాజ్యాంగం ప్రకారం ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలి మతసామరస్యాన్ని అందరూ పాటించాలని అన్నారు. మన భారతదేశం సామరస్యానికి ఒక ప్రతీక. అన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్యం లౌక్యతత్వం సోషలిజం లక్ష్యాలకు కాపాడడంలో సిఐటియు ముందు వరుసలో ఉంటుంది అన్నారు. ఈ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మతసామరస్యాన్ని పాటించాలని, దేశ అభివృద్ధి కోసం ముందు వరుసలో ఉండాలి అని అన్నారు. కొన్ని శక్తులు దేశం లో ప్రాంతాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నాయి వీటి పట్ల ప్రజలందరూ అప్రమత్తంతో ఉండాలని ఆయన అన్నారు. సదాశివపేట పట్టణంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు నన్ను ప్రత్యేకంగా ఆహ్వానించినందుకు ముస్లిం సోదరులకు అందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు

ఈ ఇఫ్తార్ విందులో అపాల్గొని జయప్రదం చేసినందుకు %వీ=ఖీ% కార్మిక సోదరులందరికీ ప్రతి ఒక్కరికి ఆయన పేరు పేరునా ధన్యవాదములు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ సిఐటి జిల్లా కార్యదర్శి జి సాయిలు సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ఎంఆర్ఎఫ్ యూనియన్ నాయకులు నర్సింలు హాజీ రాజు శేఖర్ శ్రీనివాస్ లక్ష్మయ్య గోవర్ధన్ %వీ=ఖీ% కార్మిక సోదరులందరూ పాల్గొన్నారు



# సిల్వర్ మోడల్ సాధించిన శివంశికను సన్మానించిన ఎమ్మెల్యే యశస్విని

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 24



పాలకుర్తి నియోజకవర్గం,తొర్రూరు పట్టణానికి చెందిన సతీష్-భవానిల కుమార్తె శివంశీక ఇటీవల అహ్మదాబాద్ లో జరిగిన ఇంటర్నేషనల్ చెస్ ఛాంపియన్షిప్లో సిల్వర్ మెడల్ సాధించి తెలుగు రాష్ట్రాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ విజయాన్ని గుర్తించి శివంశీకను అభినందించేందుకు పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి బంజారాహిల్స్ లోని తన నివాసానికి శివంశికను ప్రత్యేకంగా ఆహ్వానించి చిన్నారి ప్రతిభను మెచ్చుకొని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్రంలోని చిన్నారులు ప్రపంచ స్థాయిలో తమ ప్రతిభను చూపిస్తూ గొప్ప విజయాలను సాధిస్తున్నారని,శివంశీక వంటి చిన్నారులు మనకెంతో గర్వకారణమని,ఆమె సాధన, కృషి ఆదర్శంగా నిలుస్తోందని,ఇటువంటి యువ ప్రతిభావంతులకు ప్రభుత్వం అన్ని విధాల సహకరించేందుకు సిద్ధంగా ఉందని,ఆమెకు మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు నేను నా మద్దతును అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివంశీక తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు,చెస్ కోచ్,అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీ పద్మశాలి ఆత్మీయ సమ్మేళనం

ఫోకస్ న్యూస్ మల్కాజిగిరి ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి ) మార్చి 23



మిర్ట్రీ డైలీ ఫామ్ రోడ్ శ్రీ పద్మశాలి మార్కండేయ సంఘం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మన మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ మన గౌరవ సంఘ సభ్యుల చేతుల మీదుగా సన్మానించడం జరిగినది ఈ ఆత్మీయ సమ్మేళ కార్యక్రమంలో మన సంఘం ద్వారా అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీ కంది శ్రీరాములు, జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్న గౌరవ సభ్యులందరికీ ధన్యవాదములు.

# ఒంటిపూట..కనిపెట్టు.. ఓ కంట

**- ప్రారంభమైన ఇంటి పూట బడులు**

**-సరదాల మాటున ప్రమాదాలు**

**ఒబడి వదిలాక పిల్లల భద్రతపై తల్లిదండ్రులు చొరవచూపాలి**

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 24



ఒంటి పూట బడులు.. అర్థ రోజు సెలవు.. చిన్నారులకు చెప్పలేని ఆనందం.. స్నేహితులతో సరదాగా గడపవచ్చు.. ఇదీ పిల్లల ఆలోచన. సరదాల మాటున ప్రమాదాలు పొంచి ఉన్నాయి. తల్లిదండ్రులు తస్మాజాగ్రత్త.

వేసవిలో ఎండల మండుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యరీత విద్యాశాఖ ఒంటిపూట బడులు నిర్వహిస్తోంది. దీంతో పిల్లలు ఎక్కువ సమయం ఆడుకోవడానికి యత్నిస్తుంటారు. బడి నుంచి ఇంటికి రాగానే బ్యాగును ప్రక్కకు పెట్టి ఆటలు ఆడుకుంటారు. తల్లిదండ్రులు ఎంత చెప్పిన వనకుండా మారం చేస్తారు. తోటి పిల్లలతో బయటకు వెళ్లి హాయిగా గడుపాలనుకుంటారు. దీంతో తల్లిదండ్రులు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. అనారోగ్యం కొనితెచ్చుకునే ప్రమాదం ఉంది.

**వాహనాలతో జాగ్రత్త..**

ద్విచక్ర వాహనాలు సైకిళ్లపై పిల్లలకు మోజు ఎక్కువ. ఇంట్లో చెప్పకుండా వాటిని నడుపుతూ రోడ్డెక్కి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో చిన్నారులకు మోటరు సైకిళ్లుకు, సైకిళ్లకు దూరంగా ఉంచాలి. అవసరమైతే పెద్దల పర్యవేక్షణలో సైకిళ్లు, వాహనాలు నడపడం నేర్పించాలి. కానీ వారిని స్వయంగా వెళ్లనివొద్దు. అతిగా తిరిగితే ఆనారోగ్యానికి గురవుతారు. అందుకే ఎక్కువ సేపు బయట ఆడుకోనివ్వ కూడదు.

**సెల్ఫోన్, టీవీతో అనర్థం**

ఒంటి పూట బడుల సమయంలో పాఠశాల అయిపోగానే చిన్నారులను భోజనం చేయిచ్చి కొద్దిసేపు పడుకునేలా చూడాలి. ఆ తర్వాత ఇంట్లో పరిసరాలల్లో చెట్టనీడలో ఆడుకునేలా చూడాలి. అలా కాకుండా ఇంట్లో తరచూ కంప్యూటర్, వీడియో గేమ్స్ లు, టీవీ, సెల్ఫోన్లకు అతుక్కుపోతే దృష్టిలోపం తలత్తే అవకాశం ఉందని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. సాధ్యమైనంత వరకు వాటికి దూరంగా ఉండేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలి. చెరువులు, బావులతో ప్రమాదం..

**గ్రామ శివారు బావులు, చెరువులు, కుంటలు, పాలేరులు ఉన్నాయి. వీటిలో సరదాగా ఈత**

గ్రామ శివారు బావులు, చెరువులు, కుంటలు, పాలేరులు ఉన్నాయి. వీటిలో సరదాగా ఈత నేర్చుకునేందుకు వెళ్లి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ఒకవేళ వెళ్లాల్సి వస్తే తప్పని సరిగా పెద్దలను వెంటబెట్టుకొని వెళ్లాలి. అంగన్వాడీ కేంద్రాల్లో సైతం ఒంటిపూట బడులు కొనసాగుతున్నాయి. కాగా తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాల వద్దకు వెళ్లి తీసుకొని వచ్చే విధంగా జాగ్రత్తపడాలి. బాలామృతం తెచ్చుకుంటన్న క్రమంలో ఓ మహిళపై కోతులు దాడికి పాల్పడగా తప్పించుకొంది. ఇటీవల మండల కేంద్రంలోని పలువురు పిల్లలపై వీధి కుక్కలు దాడి చేసి గాయ పరిచాయి. నీటి సంపులో పడి ఓ బాలుడు మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి. కాగా ఒంటరిగా వెళ్లకూడని పిల్లలకు పెద్దలు చెప్పాల్సిన అవసరం ఉందని పలువురు పర్కొంటున్నారు.

**జాగ్రత్తగా ఉండాలి.**

వేసవి కాలంలో ప్రజలు సాధ్యమైనంత వరకు బయట తిరగరాదు. ఎక్కువగా కొబ్బరి నీళ్లు త్రాగడం మంచిది. వృద్ధులు, చిన్నారులు ఎండ ప్రభావానికి దూరంగా ఉండాలి. కూల్డ్రింక్స్ తాగకూడదు. కొబ్బరి నీళ్లు, మజ్జిక, పండ్ల రసాలు తీసుకోవడం మంచిది. కాటన్ దుస్తులు ధరించాలి. చిన్నారుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా వ్యవరించాలి.

# షహీద్ భగత్ సింగ్ చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి

**- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ%శీ% సైదులు**

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆరు భారత్ మార్చి 23




భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ అచ్చంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి కార్యక్రమాన్ని అచ్చంపేట ఆశ్రమ పాఠశాల మరియు సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ0 సైదులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు మరియు అచ్చంపేట ఆశ్రమ పాఠశాల హెచ్ఎం లింగస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని భగత్సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు

ఈ జిల్లా అధ్యక్షులు మరియు పాఠశాల హెచ్ఎం లింగస్వామి మాట్లాడుతూ... భగత్ సింగ్ చిన్ననాటి నుండే ఆంగ్లేయుల పరిపాలన వారి దోపిడీ విధానం పరదేశ పాలకుల పెత్తనం పై తిరుగుబాటు చేశాడని కేవలం 23 సంవత్సరాల వయసులో దేశం కోసం ప్రాణాలు లెక్కచేయకుండా ఆయన సహచరులైనటువంటి రాజగురు సుఖదేవులతో పాటు దేశ స్వతంత్రం కోసం ఉరికంభం ఎక్కిన సమరసిల పోరాటయోధుడని ఆన్నారు. 1907లో సర్దార్ కిషన్ సింగ్ విద్యావతి దంపతులకు జన్మించిన భగత్ సింగ్ వారి బంధువులు కుటుంబ సభ్యులు అంతా దేశ విముక్తి పోరాటంలో ఉన్నారని వారి స్ఫూర్తితో 11 ఏళ్ల వయసునుండే స్వతంత్ర పోరాటంలో పాల్గొనటమే కాకుండా అనేక రచనలు చేశాడని, ఆయన రాసిన వ్యాసాలు ప్రజలను కదిలించాయని తెలిపాడు.

ఈనాడు ఆయన చరిత్రను కనుమరుగు చేయటం కోసం పుస్తకాలలో పాఠ్యాంశాల నుండి తొలగించడం ప్రభుత్వ కార్యాలయంలో ఫోటోలు తీసివేయడం చూస్తే బాధ కలుగుతుందని ఆయన పోరాట స్ఫూర్తిని నేటి యువత అర్థం చేసుకుని దేశం కోసం దేశ ప్రజల కోసం తమ వంతు కృషి చేయాల్సినటువంటి అవసరం ఉన్నదని ఆనాడు స్వాతంత్రం కోసం జాతీయ మతం కులం ప్రాంతం అని తేడా లేకుండా పోరాడారని గుర్తు చేశారు. భగత్ సింగ్ విగ్రహాన్ని పార్లమెంట్లో ఏర్పాటు చేయాలి అని వారు కోరారు

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు రంజిత్ కార్యదర్శి మహేష్ మరియు మాజీ విద్యార్థి సంఘ నాయకులు భరత్ నాయకులు రాజు రవి సాయి సంజు విద్యార్థులు పాల్గొన్నారు.



# హాస్పటల్లో చికిత్స చేసుకుంటున్న బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లీ దయాకర్ రావు

మహబూబాబాద్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 23

నర్సింహులపేట మండలం నాగారం గ్రామ శివారులో శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరగగా తొర్రూర్ మండలంలోని చర్లపాలెం,ఫతేపురం గ్రామాలకు చెందిన మిర్చి కూలీలు రోజువారీ కూలీ పనుల నిమిత్తం వాహనంలో బయలుదేరిన క్రమంలో వారు ప్రయాణిస్తున్న వాహనం నాగారం గ్రామ సమీపంలో అదుపుతప్పి బోల్తా పడగా ఈ ప్రమాదంలో చర్లపాలెం గ్రామానికి చెందిన వారు గాయపడిన వారిని సమీపంలోని మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్లో చికిత్స తీసుకుంటుండగా ఆదివారం హాస్పటల్ కి వెళ్లి బాధితులను పరామర్శించిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరి తక్షణమే ప్రభుత్వం స్పందించి చనిపోయిన కుటుంబాలకి పది లక్షలు,గాయపడిన కుటుంబాలకి ఐదు లక్షలు ఇవ్వాల్సిందిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్,మాజీ జడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిన్న అంజయ్య,మండల అధ్యక్షులు పసుమర్తి సీతరాములు,కుర్ర శ్రీనివాస్, ప్రవీణ్ నాయకులు తదితరులు పాలొగొన్నారు.

# ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ను కలిసిన మాల నాయకులు

తొర్రూరు ఫోకస్ న్యూస్ మార్చి 23



ఎమ్మెల్సీగా ఎన్నికైన అద్దంకి దయాకర్ ను మాల మహానాడు జిల్లా నాయకులు ఆదివారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు చిట్టి మల్ల మహేష్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ లు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అద్దంకి దయాకర్ విశేష కృషి చేశాడని, ఆయన సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వడం గర్వకారణమన్నారు. రాజకీయ విశ్లేషకులుగా, సామాజిక అంశాలపై స్పందించే వ్యక్తిగా ఆయనకు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందని తెలిపారు. దళితుల హక్కుల కోసం గత కొంతకాలంగా పోరాటం చేస్తున్నాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి సైన్యం యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు గార ఉపేందర్, మానుకోట జిల్లా ఉపాధ్యక్షులు సంద అనిల్, తొర్రూరు డివిజన్ అధ్యక్షులు గౌడిశాల నవీన్, తొర్రూరు డివిజన్ యువ నాయకులు ఎనమల రాకేష్, నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.